క్లుప్తంగా

బునాదిగాని కాల్వ పరిశీలన



బునాదిగాని కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: మండలంలోని మక్తా అనంతారం గ్రామంలోని బునాదిగాని కాల్వను మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గోలి నరేందర్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, బాలకృష్ణగౌడ్, పెంటయ్య, అమరేందర్, వెంకటేష్, బస్వయ్య, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరిటౌన్ : రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కలిశారు. ఆ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి సన్మానం

వలిగొండ : మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుర్రం లక్ష్మా రెడ్డి, వనగంటి రమేష్ , ఎలిమినేటి నారాయణరెడ్డి, వనగంటి జహంగీర్, ఎలిమినేటి బుచ్చిరెడ్డి, పల్లపు శ్రీకాంత్, అరవింద్, సంపత్ పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం

రామన్నపేట : ఎమ్మెల్యేగా వేముల వీరేశం విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని పల్లివాడ కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెర్వుగట్టు వరకు చేపట్టిన పాదయాత్రను మంగళవారం ఆ పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రామన్నపేటకు చేరుకున్న పాదయాత్రకు జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పల్లివాడ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల మల్లేశం, సర్పంచ్ కడమంచి సంధ్యాస్వామి, కడారి సత్తయ్య, నాంపల్లి రాజు, నాగులంచె నరేష్, మేకల మహేష్, కర్రె స్వామి, అర్రూరి మహేష్ ఉన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, జెల్ల వెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎండీ జమీరొద్దీన్, ఆకవరపు మధుబాబు, లింగం, నోముల ప్రవీన్, వనం భిక్షపతి, క్రిష్ణ, లెంకల ప్రవీన్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, బోడ ఉపేందర్ ఉన్నారు.

కేసీఆర్‌కు గాదరి కిశోర్‌కుమార్ పరామర్శ



కేసీఆర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

మోత్కూరు : హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం పరామర్శించారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

దుప్పట్లు పంపిణీ

భువనగిరి : పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో మంగళవారం సేవా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుషపాక రుక్కమ్మ సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గడ్డం సోమనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా కందుకూరి రమేష్, ప్రధాన కార్యదర్శిగా చిప్పలపల్లి గోవర్దన్, కార్యదర్శిగా కందుకూరి వినోద్, కోశాధికారిగా మల్లెపాక నరేష్, గౌరవ అధ్యక్షుడిగా జిట్ట రాములు, బుషిపాక సత్తయ్య, గౌరవ సలహాదారులుగా కందుకూరి భిక్షమయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం లక్ష్మయ్య, కందుకూరి నర్సింహ, గడ్డం రమేష్, కందుకూరి మురళి, సైదులు, ముత్తయ్య, జినుకల కనకయ్య, ఎండీ.సమీర్, వెంకన్న, నిమ్మల శ్రీనివాస్, మూల నర్సింహ పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు యాసంగి పంటలపై అవగాహన సదస్సు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామంలోని రైతువేదికలో బుధవారం యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఏఓ ఎస్. సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన సదస్సులో శాస్త్రవేతలు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ మమత పాల్గొంటారని తెలిపారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- కంకరతేలి గుంతలమయంగా మారిన పల్లె రహదారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



కంకర తేలిన హాజీపూర్ రోడ్డు



మాచన్‌పల్లికి వెళ్లే రోడ్డు

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికీ కొన్ని గ్రామాలకు మట్టి రోడ్లే దిక్కయ్యాయి. కంకరతేలిన గుంతల రోడ్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఏళ్లకాలంగా ఆయా గ్రామాల ప్రజలు నరకం చూస్తున్నారు. మరికొన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లు కనీసం నడిచేందుకు కూడా వీలులేని దుస్థితిలో ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు స్థానికులు వాపోతున్నా రు.

కంకర తేలిన రోడ్లు..

మండలంలోని హాజీపూర్ నుంచి మైలారంకింది తండా మీదుగా మీది తండా వరకు గల మెటల్ రోడ్డు గుంతలమయంగా మారి కంకరతేలింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి వాహనదారులు జంకుతున్నారు. హాజీపూర్ నుంచి మాచన్ పల్లి వరకు గల మెటల్ రోడ్డు, మండల కేంద్రం నుంచి మల్యాల వరకు గల బీటి రోడ్డు, పెద్ద పర్వతాపూర్ మెట్టు మైసమ్మ కమాన్ వరకు గల బీటీ రోడ్డు గోతులమయంగా మారింది. తిర్మల గిరి చౌరస్తా నుంచి బీబీనగర్ మండలం జియాపల్లి వరకు గల రోడ్డు బీటీ లేచిపోయి కంకర తేలి మట్టి రోడ్డును తలపిస్తుంది. చీకటిమామిడి గ్రామం నుంచిమర్యాల మీదుగా భువనగిరి మండలం వడపర్తి వరకు గల రోడ్డు ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. మైలారం గ్రామం నుంచి మేడిపల్లి, ఫకీర్‌గూడ మీదుగా భువనగిరి మండలం తాజ్‌పూర్ వరకు గల బీటీ రోడ్డు కంకర తేలి ప్రమాదకరంగా మారింది. బొమ్మలరామారం మండల కేంద్రం నుంచి హాజీపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు మరమ్మతులకు నోచలేదు. చీకటిమామిడి నుంచి కాండ్లకుంట తండాకు, లక్ష్మి తండా, గోవింద్ తండాలకు, ఖాజీపేట్ నుంచి ఎర్రకుంట చౌరస్తా వరకు బీటీ రోడ్డు గుంతలమయంగా మారి ప్రమాదకరంగా మారింది.

బీటీ రోడ్డు వేయాలి



మాచన్‌పల్లి గ్రామానికి ఉన్న మెటల్ రోడ్డు అధ్వానంగా మారింది. గ్రామం మీదుగా తిరుమలగిరి చౌరస్తా వరకు బీటీ రోడ్డు మంజూరై రెండేళ్లు గడుస్తున్న పనులు మాత్రం ప్రారంభం కాలేదు. జిల్లా, మండల కేంద్రాలకు వేళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి బీటి రోడ్డు వేయాలని కోరుతున్నాం.

–వట్టిపల్లి సుదర్శన్, మాచన్‌పల్లి

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



చీకటిమామిడి నుంచి మర్యాల మీదుగా భువనగిరి మండలం వడపర్తి వరకు గల రోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చడంతో పాటు పలు గ్రామాలకు వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– తిప్పారం భాను ప్రకాష్, చీకటిమామిడి

దివీస్ పరిశ్రమ సేవలు అభినందనీయం



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ ఈశ్వరమ్మ

చౌటుప్పల్ : ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని కొయ్యలగూడెం ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ అన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల చెందిన విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో స్కూల్‌బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. విద్యాభివృద్ధి కోసం దివీస్ పరిశ్రమ యాజమాన్యం చేస్తున్న తోడ్పాటు విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్లు కైరకొండ అశోక్, వర్కాల రఘురాం, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణ మహోత్సవం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు, భక్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాలయంలో సోమవారం రాత్రి పార్వతీపరమేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గోశిక నర్సింహవెంకటలక్ష్మి, గోశిక భావనాఋషిదివ్య, సుంచు రాజు, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, బడుగు శ్రీరాములు, సూరపల్లి లలిత, శివ, పావని, వనం ధనుంజయ్య, గంజి వెంకటేశం, నరసింహులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు శుభాకాంక్షలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి మంగళవారం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆయన వెంట నాయకులు భాషబోయిన పాపయ్య, సూదగాని లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మంగళవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కూరెల్ల కిష్టయ్య, పంది స్వామి, పత్తెపురం సుధాకర్, తాల్లపెల్లి నర్సయ్య, కల్వల నర్సింహ, బిజ్జాల విజయ్, భూషిపాక భాను తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



రామన్నపేట : సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు



సంస్థాన్ నారాయణపురంలో..



మోత్కూరు : సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

మోత్కూరు : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో తపాలా ఉద్యోగుల సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు ఎం.డి.మౌలానా, ఉద్యోగులు ఎండీ .జమాలోద్దీన్, రాంరెడ్డి, రాజమల్లు, ఉపేందర్‌రెడ్డి, నవ్య, ఎల్లస్వామి, వెంకటాచారి, రామచందర్, వెంకటయ్య, మురళి, చరణ్, మధు, తరుణ్, శ్రీకాంత్, సాయికృష్ణ, అనిఫ్, ఖలీల్, బుచ్చయ్య, అంజలి పలువురు తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తపాలా ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎం.యాదయ్య కోరారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రామన్నపేట మండల గ్రామీణ తపాలా ఉద్యోగులు మంగళవారం విధులను బహిష్కరించి ఏఐజీడీఎస్‌యూ, ఎన్‌యూజీడీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎనిమిదిగంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఐదులక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.లింగస్వామి, మతిన్, ప్రభాకరాచారి, గౌసు, యాదయ్య, కేతనాయక్, శ్రీకాంత్, శివ, ప్రసాద్, సాయి, అరవింద్, రమాదేవి, సునీత, మౌనిక, వాజీద్, హరిప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పనికి తగిన వేతనం, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మారయ్య, చిరంజీవి, జంగయ్య, వెంకట్‌రెడ్డి, జగదీష్, భాస్కర్, వంశీ, వీరాబాబు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

గుండాల : గడపగడపకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గత పాలకులు తొమ్మిదిన్నర సంవత్సరాలు దోచుకుని దాచుకున్నారే తప్పా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఎంపీటీసీ కొర్న నరేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫొద్దీన్, సర్పంచ్ చిందం వరలక్ష్మి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కోలుకొండ యాదగిరి, వెంకటేశ్వర్లు, విశాలాక్ష్మి, రాజరత్నం, బండారు వెంకటేష్, భిక్షం, నాగిరెడ్డి, అన్నెపర్తి యాదగిరి, భాస్కర్ పలువురు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం

గుండాల : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు బాధ్యతతో పని చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు సంబంధిత మంత్రులకు విన్నవించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి సాగు వివరాలు నమోదు చేయాలన్నారు. మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న బస్టాండ్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఎంపీపీ తాండ్ర అమరావతి వవినతి పత్రం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం, ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎస్ఐ యాకన్న, ఏఈలు దామోదర్, అనూష, పరమేశ్వర్, డాక్టర్లు హైమావతి, ప్రత్యూష, యాకూబ్, ఏఓ లావణ్య, షమీమ్ భేగం, యాకుపాషా భేగం, ఏపీఎం అంజయ్య, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, యాదయ్య, రామచంద్రయ్య, సతీష్, సాయికిరణ్, సందీప్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన బూడిద నాగరాజు మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహా పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం లక్ష పుష్పార్చన, అయ్యప్ప స్వామి పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కీర్తి సంజీవ గురుస్వామి ఆర్థిక సహాయంతో పడిపూజ, సంబూద్రి విష్ణు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, నిర్మల దర్శనం, అష్ట ద్రవ మహాగణపతి హోమం,సర్వాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం సభ్యులు రాపోలు రామచంద్రం, మెరుగు గోపాల్, బోడిగ బాబు, గంగాపురం వెంకటేష్, వంగూరు కృష్ణ, యన్నం శివకుమార్, దోంత సుదర్శన్, రామకృష్ణ, వెంకటేష్, నర్సింహ్మ, తండ కిషన్, శెట్టి శ్రీనివాస్, చేరాల లింగస్వామి, ఆడపు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బహదూర్‌పేటలో అన్నదానం

ఆలేరురూరల్ : ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల అయిలయ్య గెలిచిన సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు వట్టిపల్లి సిద్దిరాజు, శ్రీరాములు, కూళ్ల నర్సింహులు, సిద్దిరాజు, భిక్షపతి, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌కు వినతి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ఎక్స్ రోడ్డు వద్ద వెంచర్‌లలో గ్రామ పంచాయతీ అనుమతులు లేని ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయొద్దని మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ ఎండీ.గౌస్‌బాబాకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, ఉప సర్పంచ్ కొత్తోజు కృష్ణ, నాయకులు భట్టు మొగులయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేతిరాతలో మెళకువలు నేర్చుకోవాలి

తుర్కపల్లి: చేతిరాతలో మెళకువలు నేర్చుకోవాలని తెలంగాణ హ్యాండ్ రైటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు లూసిడా హ్యాండ్ రైటింగ్‌లో మెళకువలను నేర్పించారు. విద్యార్థులకు లూసిడా హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మంచి చేతిరాతతో పరీక్షల్లో మార్కులు అధికంగా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోతంశెట్టి చక్రపాణి సేవలు మరువలేనివి

భువనగిరిటౌన్ : పోతంశెట్టి చక్రపాణి భువనగిరి ప్రాంతానికి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోతంశెట్టి చక్రపాణి ప్రథమ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని చక్రపాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్రపాణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, అతహర్, మంజుల, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌కు చక్రపాణి ప్రథమ వర్ధంతి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చక్రపాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్ , శిరీష్ రెడ్డి, ఎంపీటీసీ ప్రశాంత్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన బత్తిని విక్రమ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ తరఫున మంజూరైన ప్రమాద బీమా రూ. 2లక్షల చెక్కును మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలె మల్లేశం, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరాములు, మండల ప్రధాన కార్యదర్శి గజెల్లి శంకరయ్య, గజెల్లి పరుశారాములు, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని నర్సాయిగూడెం గ్రామానికి చెందిన రుద్రారం బుచ్చమ్మ ఇటీవల మృతి చెందింది. ఎంపీటీసీ పసల జ్యోతి విజయానంద్ మంగళవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, విన్సెంట్ , స్వామి, ఐలయ్య, బాలస్వామి, సుశీల, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో వరికుప్పల అశోక్ (48) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం సుశ్రీత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్య, నాయకులు పసునూరి చంద్రయ్య, సారగండ్ల రాములు, ఆకుల రవి, దయ్యాల బీరయ్య, మాంద్ర సత్తయ్య, వేముల శ్రీను, వరికుప్పల అంజయ్య, ఎల్లయ్య, నర్సయ్య, అయిలయ్య, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసిన నాయకులు

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రేవతి, అంజయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశానికి సన్మానం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు అయిటిపాముల పెద్దులు, నిమ్మల మధు,గంజి చక్రపాణి, ప్రవీన్, గుంటోజు మధు, రావిటి రమేష్, రుద్ర వెంకటేష్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు మదిర అభిత్‌నగర్‌లో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కోసం తన సొంత ఖర్చులతో ప్లాంట్ నిర్మిస్తున్నానని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న చాడ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కొండాపూరం గ్రామానికి చెందిన పంజాల విష్ణు కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, ఉపేందర్‌రెడ్డి, పంజాల పెంటయ్యగౌడ్, మహేందర్, వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, పిచ్చిరెడ్డి, నరహరి, సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రాజాపేట : మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాష్ట్రీయ బాల సంస్థ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎత్తు, బరువు, చెవి, ముక్కు, గొంతు, చర్మ సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండడానికి విద్యార్థులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, నియమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ కవిత, బోడ ప్రశాంత్, ఉపాధ్యాయులు భారతి, ప్రసూన కుమారి, హసనొద్దీన్, మల్లేశ, శ్రీమతి, సంగీత, అనిత పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేయాలి

మునుగోడు: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి వెంటనే అమలు చేయాలని మునుగోడు నియోజకవర్గ మాదిగ జేఏసీ ఇన్‌చార్జ్ మేడి చంద్రస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మునుగోడులో జరిగిన మాదిగ జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈ నెల 18,19 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మాదిగలంతా భారీగా తరలివచ్చి ఎస్సీ వర్గీకరణ సాధనకు మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండు పరుశరామ్, పందుల సురేష్, అందుగుల కృష్ణ, జీడిమడ్ల రమేష్, లింగస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక మాస పూజలు



భువనగిరి : పచ్చలకట్టసోమేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

భువనగిరి : పట్టణంలోని పచ్చలకట్టసోమేశ్వరాలయంలో కార్తీక మాసం చివరి రోజు మంగళవారం కౌన్సిలర్ పడిగెల రేణుకప్రదీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, నాగరాజు శర్మ, కోల్లూరి రాజు, సురేష్, గిరీష్, దర్గాయి దేవేందర్, మధు, శ్రీధర్, నవీన్, రవి పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని పలు శివాలయాలు మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు.



రామన్నపేట : నిధానపల్లి మల్లన్నగుట్టపై పూజలు చేస్తున్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం చివరి రోజును పురస్కరించుకుని మంగళవారం ఆకాశదీపాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వెలిగించారు. అర్చకులు శ్రీనివాస్‌ఆచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ సోలిపురం చంద్రారెడ్డి, మల్లేష్, నగేష్, సోమ వెంకన్న, రాంప్రసాద్, జయశ్రీ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గౌస్‌నగర్‌లో అన్నదానం

భువనగిరిరూరల్ : మండలంలోని గౌస్ నగర్‌లో కార్తీక మాసం సందర్భంగా శ్రీ పంచతనయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భగత్ యూత్ మాజీ అధ్యక్షుడు పాక జహంగీర్ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల బృందం సభ్యులు భూషబోయిన నరసింహ యాదవ్, రాగిరి బాలరాజు గౌడ్, పాక మహేష్ యాదవ్, నల్లమాసు ప్రసాద్ గౌడ్, బలుగూరి యాద్ది రెడ్డి, నల్ల మాస్ కుమార్, గడసందుల వెంకటేశం, ఈర్ల వెంకటేశం, పెద్ద శంకర్, చిన్న శంకర్, బలుగూరి మధుకర్ రెడ్డి, రాగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : దీపాలు వెలిగిస్తున్న భక్తులు